తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 337 పేజీలు - 6 ఆదివారం 27 అక్టోబర్ 2024

దండుపాళ్యం బ్యాచ్‌లా బిఆర్ఎస్ సోషల్ మీడియా: జగ్గారెడ్డి ఫైర్

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 26 : బిఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. వారిద్దరికీ మతిభ్రమించిందని దుయ్యబట్టారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. అధికారం లేక కెటిఆర్, హరీశ్ రావు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు.ఇక, బిఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం బ్యాచ్‌లా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టనని హెచ్చరించారు. తాను కలెక్టర్‌ను తిట్టినట్టు వీడియో క్రియేట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనపై ట్రోల్ చేసేవాళ్లు దొరికితే బట్టలూడదీసి కొడతాననని జగ్గారెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ

- నిర్మాణానికి ముందుకు వచ్చిన మెగా కంపెనీ
- ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న మెగా
- కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింది 200 కోట్లు కేటాయింపు

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 26 : యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం మరో ముందడుగు పడింది. స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లను మేఘా కంపెనీ కేటాయించింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను మేఘా కంపెనీ స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు మేఘా కంపెనీ ముందుకొచ్చింది.సచివాలయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి కంపెనీ ప్రతినిధుల బృందం చర్చలు జరిపారు. సీఎంతో పాటు చర్చల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ వివరాలు 2లో

అధికారిక లాంఛనాలతో పద్మశ్రీ కనకరాజు అంత్యక్రియలు

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 26 : గుస్సాడీ నృత్య కళాకారుడు, పద్మశ్రీ కనకరాజు(70) మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అరుదైన కళాకారుడు కనకరాజు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన సీఎం.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధికారిక లాంఛనాలతో గుస్సాడీ కనకరాజు అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియల కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయి గ్రామానికి చెందిన గుస్సాడీ కనకరాజు శుక్రవారం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఈరోజు మర్లవాయిలో ఆదివాసీల సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరగనున్నాయి. ఆదివాసీల గుస్సాడీ నృత్యానికి గానూ 2021లో కనగరాజుకు కేంద్ర ప్రభుత్వం 'పద్మశ్రీ' అవార్డుతో సత్కరించింది.

మూసీ బ్యూటిఫికేషన్ చేస్తాననేది కేవలం

డబ్బుల కోసమే రేవంత్ యత్నం

- మరోమారు ఈటెల విమర్శలు

తొలి అక్షరం/హైదరాబాద్:అక్టోబర్ 26 : సీఎం రేవంత్ రెడ్డి మూసీ బ్యూటిఫికేషన్ చేస్తాననేది కేవలం డబ్బు సంచులు నింపుకోవడానికేనని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరోమారు ఆరోపించారు. ఇప్పటివరకు నిర్మించిన మురుగు శుద్ధి కేంద్రాలు(ఎస్టీపీ)లను ప్రారంభించే తెలివి సీఎంకు లేదని దుయ్యబట్టారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని టీకేఆర్ కాలనీలో మూసీ పరివాహక ప్రాంతాన్ని వివరాలు 2లో

కొడంగల్ నుంచే రేవంత్ పతనం

- కాంగ్రెస్ నేతలు పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
- తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కెటిఆర్

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 26: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వివరాలు 2లో

కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- అన్నికేసులపైనా విచారణ సాగుతున్నాయి
- అవినీతి నేతలను ఎవ్వరినీ వదిలే ప్రసక్తి లేదు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది
- కేబినేట్ విస్తరణ అధిష్ఠానం, సిఎం చూస్తారు
- త్వరలోనే పార్టీ పునర్వ్యవస్థీకరణ చేపడతాం
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 26 : కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారని ప్రపంచానికంతా తెలిసిందని, అందుకే కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్యలకు సర్వత్రా డిమాండ్ పెరుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అవినీతి పరులను ప్రభుత్వం వదలబోదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం డిజైన్ మార్చి వ్యయం పెంచారని ఆరోపించారు. కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టారని.. ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై కమిషన్ విచారణ జరపుతోందని.. కాళేశ్వరం వాస్తవాలు బయటకు రావాలని అన్నారు. అన్యాయంగా ప్రభుత్వం ఎవరిపైన కేసులు పెట్టదని.. అదే విధంగా తప్పు చేసిన ఎవరినీ వదలదని హెచ్చరించారు. రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన కేబినెట్ విస్తరణపై గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం మీడియా ప్రతినిధులతో ఇష్టగోష్ఠిగా మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీ, ముఖ్యమంత్రి కనుసన్నలలో జరుగుతుందని.. తాను పార్టీ వ్యవహారాలు మాత్రమే చూస్తున్నానని అన్నారు. కేబినెట్ విస్తరణ పార్టీ హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. త్వరలో పీసీసీ వివరాలు 2లో

జర్నలిస్టుల అక్రిడేషన్లపై కమిటీ చర్చ

15లోగా వినతులు సమర్పించాలని సూచన

ఇందిరమ్మ లబ్దిదారుల కోసం ప్రత్యేక యాప్

- యాప్ ద్వారా అర్హులను ఎంపిక చేస్తామన్న పొంగులేటి

పోలీస్ శాఖలో క్రమశిక్షణ ఉల్లంఘించిన సహించేది లేదు: డిజిపి..

పోలీస్ శాఖలో క్రమశిక్షణ ఉల్లంఘించిన సహించేది లేదు: డిజీపి..

తొలి అక్షరం/హైదరాబాద్:అక్టోబర్ 26 : పోలీస్ బెటాలియన్స్ లో ఆందోళన చేసిన వారిపై కఠిన చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపిన డిజిపి జితేందర్ తెలిపారు. సెలవులపై పాత పద్ధతిని అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్ళీ ఆందోళనకు దిగడం విషయంలో పోలీస్ శాఖ సీరియస్ గా ఉందని తెలిపారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ ఉల్లంఘన సహించమని చెప్పారు. ఆందోళన వెనకాల ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానం ఉందని తెలిపారు. ఆందోళన చేసిన వారిపై రెండు చట్టాల చర్యలకు ఆదేశించామన్నారు.

తనిఖీలు లేకుండానే మేడిగడ్డకి సబ్‌స్టాన్షియల్ పత్రం

- కాళేశ్వరం కమిషన్ ముందు సిఈ సుధాకర్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్:అక్టోబర్ 26: కాళేశ్వరం కమి షన్ ముందు చీఫ్ ఇంజినీర్ (సీఈ) సుధాకర్‌రెడ్డి శనివారం విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల టెండర్లపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఆయన్ను విచారించింది. డీపీఆర్ తయారీ పనులను నామినేషన్ పద్ధతిన వ్యాప్కోస్‌కు అప్పగించినట్లు సుధాకర్‌రెడ్డి కమిషన్‌కు తెలిపారు. తనిఖీలు లేకుండానే మేడిగడ్డ బ్యారేజీకి సబ్‌స్టాన్షియల్ పత్రం ఇచ్చినట్లు అంగీకరించారు. డీపీఆర్ ప్రకారం కాఫర్ డ్యామ్‌కు డబ్బులు ఇచ్చినట్లు సుధాకర్‌రెడ్డి తెలిపారు.మేడిగడ్డ బ్యారేజీ డిజైన్ ఖరారు వేళ ఎల్‌అండ్‌టీ సంస్థని సంప్రదించినట్లు వివరించారు. విచారణ సందర్భంగా అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి ఎవరని కమిషన్ ప్రశ్నించింది. దీనికి సుధాకర్‌రెడ్డి.. హరీశ్‌రావు అని సమాధానమిచ్చారు. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఎలాంటి ఆదాయం లేదని సుధాకర్‌రెడ్డి చెప్పారు. వరద వేగాన్ని అంచనా వేయక పోవడం వల్లే బ్లాకులు దెబ్బతిన్నాయని కమిషన్‌కు వివరించారు.

26న పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశం

తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 26:భారత రాజ్యాంగ స్వీకరణ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 26న పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక ఉమ్మడి సమావేశం జరిగే అవకాశం ఉందని శనివారం అధికారులు వెల్లడించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ రజ్యాంగాన్ని ఆమోదించగా 1950 జనవరి 26న అది అమలులోకి వచ్చింది. సంవిధాన్ సభకు చెందిన సెంట్రల్ హాలులో లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశం నవంబర్ 26న జరిగే అవకాశం ఉంది. నవంబర్ 26వ తేదీని ఇదివరకు జాతీయ న్యాయ దినోత్సవంగా పాటించేవారు. రాజ్యాంగ విలువల గురించి ప్రజలను ప్రోత్సహించే ఉద్దేశంతో నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది.

ప్రాణహిత నదిలో ముగ్గురు గల్లంతు

తొలి అక్షరం/ఆసిపాబాద్,అక్టోబర్ 26: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రాణహిత నదిలో ముగ్గురు గల్లంతయ్యారు. బెజ్జూరు మండలం గోల్కొండ గ్రామానికి చెందిన జహీర్ హుస్సేన్ (24), ఇర్షాద్ (20), మోసిద్ (22), కాజీమ్ అనే యువకులు శనివారం బెజ్జూర్ మండల కేంద్రంలో బంద్ ఉండటంతో సరదాగా బెజ్జూర్ మండలం ఎర్రబండ రేవు వద్ద ప్రాణహిత నదిలో ఈత కొట్టేందుకు వెళ్లి గల్లంతయ్యారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో బెజ్జూర్ ఎస్సై విక్రమ్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. యువకుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

ఫిబ్రవరి 12 నుంచి మేడారం మినీ జాతర

తొలి అక్షరం/ములుగు,అక్టోబర్ 26 :దక్షిణభారత కుంభమేళాగా ఖ్యాతిగాంచిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సారలమ్మల మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుంచి నాలుగు రోజులపాటు ఈ మినీ జాతర జరగనుంది. రెండేళ్లకోసారి మేడారం మహా జాతర జరుగుతుండగా.. అధిక సంఖ్యలో భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. వనంలో కొలువైన వనదేవతలు జనం మధ్యకు రావడంతో అడవి అంతా జనసంద్రమవుతుంది. మహా జాతర జరిగిన మరుసటి సంవత్సరం చిన్న జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇవాళ సమావేశమైన పూజారులు.. మినీ జాతర తేదీలను ప్రకటించారు.

కొడంగల్ నుంచే రేవంత్ పతనం

(మొదటి పేజీ తరువాయి)

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిం చారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమీషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో తెలంగాణ అట్టుడుకుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు ప్రగతి పథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమిషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ధర్నాలు, రాస్తారో కోలతో తెలంగాణ అట్టడుకుతుంటే? మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోం దని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నూతన కార్యవర్గ నియామకం ఉంటుందని.. డీసీసీలుగా ఎమ్మెల్యేలతో పాటు సమర్థులకు కార్యవర్గంలో స్థానం ఉంటుందని అన్నారు. ఇతర పార్టీల నాయకుల చేరికలతో కొన్ని సమస్యలు తలెత్తాయని.. పాత కొత్త నేతలను సమన్వయం చేసుకోవాల్సి ఉందని అన్నారు. జీవన్ రెడ్డి సన్నిహితుడు మరణంతో మనస్తాపానికి లోనయ్యారని.. బాధతో ఆయన లేఖ రాశారన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో సీనియర్ నాయకుడని.. ఆయనకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో పొలిటికల్ బాంబు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి చేసిన కామెంట్స్ స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారి గురించే పొంగులేటి మాట్లాడారని భావిస్తున్నానని అన్నారు. అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండా సురేఖ మాటలను పార్టీ పరంగా సమర్థించమన్నారు. వెంటనే కొండా సురేఖ తన మాటలు ఉపసంహరించు కున్నారని గుర్తు చేశారు. రానున్న డిసెంబర్ నెలలో కొన్ని శుభవార్తలు వింటారని మహేష్ గౌడ్ అన్నారు. మరోవైపు.. 2029 ఎన్నికలు మాకు ఫైనల్ అని.. రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉంటుందని తెలిపారు. బీసీ విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొంత డివియేట్ అవుతున్నారని.. ఆయనతో నేను, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపదాస్ మున్సి మాట్లాడామని.. అన్ని సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ కులగణనపై నవంబర్‌లో సమావేశాన్ని నిర్వహించాలని అనుకుంటున్నామని.. ఆ సమావేశానికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను ఆహ్వానించామని తెలిపారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. అలాగే విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదని అన్నారు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది, కానీ పదేళ్లలో రూ.8లక్షల కోట్లు కేసీఆర్ తెలంగాణపై అప్పు చేశారని విమర్శించారు. ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో విడుతల వారిగా చేసిన దానికంటే తాము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువేనని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన లేదని చెప్పారు. హైడ్రాలో ఒక్కటే పేదల ఇల్లు కూలిందని చెప్పారు. సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ పట్టుకుందమంటే పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ నడుపుతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టాంమని వివరించారు. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయని అన్నారు. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదన్నారు. నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటని అన్నారు. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చామనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్ధాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన అని వివరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. బీఆర్ఎస్‌లో ఏముందని చేరతారు. కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టలు వర్తిస్తాయి. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు.పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని కొందరు చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

జర్నలిస్టుల అక్రిడేషన్లపై కమిటీ చర్చ

● 15లోగా వినతులు సమర్పించాలని సూచన

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 26 : రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రెడిటేషన మంజూరికి అవసరమైన విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ, ప్రథమ సమావేశం శనివారం, బూర్గుల రామకృష్ణారావు భవనంలో జరిగింది.మీడియా అకాడమీ చైర్మన్ కె .శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఆంధ్రజ్యోతి ఎడిటర్, కె.శ్రీనివాస్ , సియాసత్ న్యూస్ ఎడిటర్, ఎమ్మెల్సీ, అమీర్ అలీ ఖాన్, హిందూ పొలిటికల్ ఎడిటర్, ఆర్ రవికాంత్ రెడ్డి, సీనియర్ ఫోటో జర్నలిస్ట్, కె .నరహరి, సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ డి.యస్. జగన్ పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర హైకోర్టు తీర్పులు, నూతన మార్గదర్శకాలు, వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న అక్రిడిటేషన్ కమిటీ నిబంధనలను, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ఇతర మీడియాకు అక్రిడిటేషన్ల అంశాలపై ప్రాథమికంగా చర్చించింది. రాష్ట్రంలో నూతన మార్గదర్శకాలపై జర్నలిస్టు యూనియన్లు/ అసోసియేషన్లు, ప్రెస్ క్లబ్బులు, వ్యక్తుల నుండి ప్రత్యేక కమిటీకి రాతపూర్వకమైన సలహాలు, సూచనలను ఆహ్వానించింది. నవంబర్ 15లోగా వాటిని సమాచార పౌర సంబంధాల శాఖ, జాయింట్ డైరెక్టర్‌కు అందజేయాల్సిందిగా కోరింది.

మూసీ బ్యూటిఫికేషన్ చేస్తాననేది కేవలం డబ్బుల కోసమే రేవంత్ యత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి పరిశీలించారు. ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న ఈటల.. ప్రజల దృష్టి మళ్లించేందుకే హైడ్రా, మూసీ పేరుతో కొత్త నాటకాలకు తెర లేపారన్నారు. పేదలకు అన్యాయం చేసి పెట్టుబడిదారులకు వత్తాసు పలకడం సీఎం రేవంత్ రెడ్డికే చెల్లిందని ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిజస్వరూపం తెలిసేందుకు ఆరేళ్లు పడితే.., రేవంత్ దుర్బుద్ధి ఆరు నెలల్లోనే బయట పడిందన్నారు. ఇష్టారీతిన వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పాలనకు మంచి రోజులు ముగిశాయన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదన్నారు. మూసీలో విషపదార్థాలు, రసాయనాలు చేరకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మెఘా కంపెనీ నిర్వాహకులు చర్చలు జరిపారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా కంపెనీ ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మేఘా కంపెనీ చేసుకుంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.అకాడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో నిపుణులతో తయారు చేయించిన డిజైన్‌లపై చర్చించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించ డానికి ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్‌రడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఇందిరమ్మ లబ్దిదారుల కోసం ప్రత్యేక యాప్

● యాప్ ద్వారా అర్హులను ఎంపిక చేస్తామన్న పొంగులేటి

తొలి అక్షరం/హైదరాబాద్:అక్టోబర్ 26 : రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు చేయాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించా. లబ్దిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకోవాలి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు.

ప్రజలతో మమేకమై ప్రజల కోసం నిత్యం అందుబాటులో ప్రజా నాయకుడు ఎంపీ బలరాం నాయక్...

తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 26: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వినతులతో వచ్చిన ,ప్రతి ఒక్కరిని ప్రేమతో పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకొని అక్కడికక్కడే వారి సమస్యలను పరిష్కరించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్

దద్దరిల్లిన మహబూబాబాద్ ఆర్డిఓ కార్యాలయం

తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 26: వందలాది మంది విద్యార్థులు తో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడిమహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద సెంటర్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీవిద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గద్దె దిగడం ఖాయంఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనియం కమిటీ సభ్యులు గుండ్ల రాకేష్ మరియు నాయకుడు వేణు మహేష్ వినోద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాంబ్ స్క్వాడ్ అంజయ్యకు సన్మానం..

తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 26:ఇటీవల జరిగిన మొదటి తెలంగాణా స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ లో అంటి సబాటేజ్ చెక్ విభాగంలో రూమ్ సెర్చ్ నందు గోల్డ్ మెడల్ సాధించి మన మహబూబాబాద్ పోలీస్ కీర్తిని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సాధించినందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు , బానోత్ నెహ్రూ రాథోడ్ మరియు సురేందర్ సెక్రటర్ శాలువతో సత్కరించారు.

సిపిఎం గ్రామ కార్యదర్శిగా పరికి మధుకర్ ఏకగ్రీవ ఎన్నిక

తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్24: చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం గ్రామ కార్యదర్శిగా పరికి మధుకర్ ను పార్టీ సభ్యులందరూ కలిసి శుక్రవారం రోజున జరిగిన గ్రామ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సిపిఎం మండల కార్యదర్శి నవీన్ల స్వామి తెలిపారు ఈ సందర్భంగా మధుకర్ మాట్లా డుతూ..ఎర్రజెండా అభివృద్ధి కై నాపై నమ్మకంతో గ్రామ కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, పార్టీ అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటా లు చేయడానికి సిద్ధంగా ఉంటారని ఆయన తెలియజేశారు.

గారే జయరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన (ఎన్‌హెచ్‌సిఆర్) రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య

తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 26: పర్వతగిరినేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి (ఎన్ హెచ్ సి ఆర్) గ్రేటర్ వరంగల్ అధికార ప్రతినిధి గారే జయరాజ్ సోదరుడు గారే కమలాకర్ గారు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఈరోజు పెరికవేడు గ్రామంలో వారి కుటుంబ సభ్యులను కలిసి పరమార్శించడం జరిగింది. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఉచ్చత శ్రీకాంత్, స్టేట్ ఈసీ మెంబర్ పాక శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ జనరల్ సెక్రెటరీ కోమండ్ల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ప్రచార కార్యదర్శి వీసంపల్లి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మ యుద్ధ మహాసభకు బయలుదేరిన పర్వతగిరి మండల మాదిగ జాక్ నాయకులు

తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 26: పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీలకు అతీతంగా మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లుచు పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వరంగల్ హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్ లో జరుగు మీటింగ్ కు తరలి వెళ్ళినారు. ఈ సభలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ మరియు తదితర ప్రముఖులు ప్రసంగించాదరు. ఈ కార్యక్రమంలో జంగిలి బాబు. వంగాల రవీందర్.జిల్లా ధర్మయ్య. చిన్నపాక శ్రీనివాస్. వల్లందాస్ వెంకన్న. జిల్లా శ్రీనివాస్. తాటికాల నరసయ్య. బోట్ల మధు. గడ్డం ఉదయ్. నరకుడు రవీందర్. రాపాక నాగయ్య. జంగిలి భాస్కర్. వర్షం దుర్గ స్వామి. చల్ల వెంకన్న. కందికట్ల స్కైలాబ్ బాబు. చిన్నపాక శ్రీకాంత్. జంగిలి యాకయ్య. వర్షం కుమార్. రాపాక యాకయ్య. రాపాక రమేష్. బోట్ల వెంకన్న. బొట్ల భాస్కర్. గిద్ద సారయ్య. రాపాక ప్రభాకర్. తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే విగ్రహ ఏర్పాటు కోసం మున్సిపల్ కమిషనర్‌కు వినతి

- మహిళ అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తులు జ్యోతిబాపూలే దంపతులు
- బీసీ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

తొలి అక్షరం/నర్సంపేట,అక్టోబర్26: పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా అంగడి సెంటర్ దగ్గరలో ఉన్న సెంట్రల్ బ్యాంకు ముందు గత కొన్ని సంవత్సరాలనుండి మహాత్మా మహానీయులైన జ్యోతిబాపూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతి కార్యక్రమాలను బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. మహనీయులైన మహాత్మా జ్యోతిబాపూలే,సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ.. నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞాపనపత్రాన్నిఅందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్ అడ్వకేట్, భేతి విశ్వబంధు (భాస్కర్), పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, గట్టు ఆనంద్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్,ఓడపెల్లి రమేష్, మర్రి క్రాంతి కుమార్, గోపగాని నాగరాజు,శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మైత్రి అసోసియేషన్ సేవలు మరింత విస్తరించాలి: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, అక్టోబర్ 26: మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోమైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు మరింత విస్తరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిఅన్నారు.డివిజన్ కేంద్రంలోని మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మైత్రి భవన నిర్మాణానికి టియుఎఫ్ఐడిసి నుండి రూ. 20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. భవన నిర్మాణానికి ఇంకా కావాల్సిన నిధులు కేటాయిస్తామన్నారు.మైత్రి ఆధ్వర్యంలో చేసిన సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గడల శ్రీనివాస్,వ్యవస్థాపక అధ్యక్షుడు జీనుగ విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లి కృపాల్,కోశాధికారి వి.సురేష్,గౌరవ సలహాదారులు తీగల కృష్ణారెడ్డి,కుర్ర శ్రీనివాస్,కె. సంపత్ రెడ్డి, వ్యవస్థాపక సభ్యులు సోమ రాజశేఖర్,గజ్జల ఉపేంద్ర చారి, దొంగరి శంకర్, కృపాకర్ రాజు, కేశెట్టి ప్రవీణ్, దేవేందర్, తుమ్మల మల్లేశం, జనార్దన్, అక్కిర శంకర్, శివకుమార్,యాదవ రెడ్డి, పులిగుజ్జ రవి, కాంగ్రెస్ నాయకులు హమ్యా నాయక్, విజయపాల్ రెడ్డి, వెంకటనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాఘవరెడ్డి సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్..

తొలి అక్షరం/నెల్లికుదురు, అక్టోబర్ 27: రాఘవరెడ్డి సేవలు చిరస్మరణీయమని మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.మండలం శ్రీరామగిరి మాజీ సర్పంచ్ వెంకటాపురం వాసి పొలం రాఘవరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీరామగిరి గ్రామ సర్పంచిగా రెండు పర్యాయాలు పనిచేసే గ్రామస్తుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని, మంచి పరిపాలన దక్షకుడుగా పేరు తెచ్చుకున్నాడని,రాఘవ రెడ్డిమరణం చాలా బాధాకరమన్నారు,అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అండదండగా నిలుస్తుందని కుటుంబ సభ్యులు ఎవ్వరు ఆధైర్య పడవద్దు అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మాజీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్, వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి నరసయ్య సిపిఐ మండల కార్యదర్శి తూటి వెంకటరెడ్డి, నాయకులు డోనికని శ్రీనివాస్, మాధరి ప్రశాంత్, గొల్లపల్లి యాదగిరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నర్సంపేట కన్వీనర్‌గా బోట్ల పవన్



తొలి అక్షరం/నర్సంపేట,అక్టోబర్26: నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామానికి చెందిన బొట్ల పవన్ ను నర్సంపేట ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ కన్వీనర్ గా నియమించారు.సందర్భంగా బోట్ల పవన్ మాట్లాడుతూ... మా కుటుంబం త్యాగాల కుటుంబం అని ఒక దళిత సామాజిక వర్గంలో పుట్టి విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కార దిశగా పోరాటం చేశారు అని తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై ఎలుగెత్తి మలిదశ తెలంగాణ ఉద్యమ కాలంలో నల్లబెల్లి మండల జేఏసీ చైర్మన్ గా విధులు నిర్వహిస్తు నర్సంపేట జేఏసీ చైర్మన్ అంబటి శీను నేతృత్వంలో పలు కార్యక్రమాలకు రూపకల్పన చేస్తు తెలంగాణ రాష్ట్రం ప్రకటించాలని నల్లబెల్లి మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష,జైలు జీవితాన్ని గడిపానని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రచ్చబండ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉదృతం చేయడం కోసంతెలంగాణ ఉద్యమ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నల్లబెల్లి మండలంలో ఉన్న18 గ్రామ పంచాయితీలలో తన టీం సభ్యులతో కలిసి7 రోజులపాటు పాదయాత్ర చేశానని నల్లబెల్లి మండలంలో విద్య విద్యార్థులను ఐక్యం చేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని ఆలోచనలో భాగంగా నల్లబెల్లి మండల కేంద్రంలో భారీ బహిరంగ సభను కూడా నిర్వహించానని.అదేవిధంగా చైతన్య యాత్రల పేరుతో అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీలు,విద్యార్థి కమిటీలు, మహిళా కమిటీలు కూడా తన ఆధ్వర్యంలో వేయడం జరిగిందిఅని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నల్లబెల్లి మండల కేంద్రంలో అనేక నిరసన కార్యక్రమాలు ధర్నాలు రాస్తారోకోలు దిష్టిబొమ్మల దహనం నిరాహార దీక్షలు 2009 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే అంతవరకు ప్రతిరోజు పోరాటాలు నిర్వహించడం జరిగిందనీ నర్సంపేట డివిజన్ జేఏసీ,వరంగల్ జిల్లా జేఏసీ,రాష్ట్ర జేఏసీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నానని దాని ఫలితంగా అప్పటి పోలీసులు అనేక కేసులు పెట్టి జైలుకెళ్లిన వ్యక్తి,రైల్వే కేసులు,క్రిమినల్ కేసులు, బైండ్రెవర్ కేసులు ఇలా అనేకం ఉన్నాయిఅని డాక్టర్ కోదండరాం అండదండలుగా ఉంటు ఆకుల సాంబరావు ఆధ్వర్యంలో 15 రోజులు కోదండరాం ఇంటి చుట్టు పాగా వేసి సాగరహారం,మిలియన్ మార్చ్ విజయవంతనికి కృషి చేసి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ముందు వరుసలో ఉండి కష్టపడి లా పూర్తి చేసి ప్రస్తుతం నర్సంపేట న్యాయస్థానంలో న్యాయ వాదిగా పనిచేస్తూ అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనినిత్యం ప్రజల మనిషిగా అందరికీ అందుబాటులో ఉన్న తనపై నమ్మకంతో నర్సంపేట నియోజక వర్గ,అధ్యక్షులుగా నియమించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కి,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి కి,ఉద్యమ కారు ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావుకి,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్ కి,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అన్ని మండలాల అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు,మండల కమిటీ సభ్యులకు,అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానం వారి భగవద్గీత గ్రంథాలను అందజేత

తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 26: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని పెద్ద కొర్పోల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు అందించిన భగవద్గీత గ్రంథాలను గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, గ్రామీణ వైద్యులు వరంగల్ జిల్లా ఐసిఐ అధ్యక్షులు, ఎల్ ఐ సి సలహాదారులు డాక్టర్ బక్కి, శంకర్ మరియు హనుమాన్ భక్తులు గురు స్వామి పెండ్యాల పెరుమాండ్ల స్వామి, ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు గీత సారమును అనుసరించి మాట్లాడుతూ కర్మయోగము, భక్తి యోగము, జ్ఞాన యోగము అనే మూడు జీవన మార్గాలు భగవంతుని తత్వము, ఆత్మ, స్వరూపము ముఖ్యంశాలని అన్నారు. భగవద్గీత గురించి ఎందరో పండితులు, సామాన్యులు, ఔత్సాహికులు కూడ అర్థాలు, అంతరార్థాలు, సందేహాలు విశేషాలను వివరించడం జరిగిందని అన్నారు. ఆత్మ నిత్యము సత్యమైనది, చావు లేనిది. మృత్యువు వారి శరీరాల నుండి వేరు చేస్తుంది కానీ ఆత్మను చంపదు అని గీతా సారాంశమును తెలియజేశారు. సత్యమైన జ్ఞానము ఆత్మ జ్ఞానమే అని తనను తాను తనలోని అంతరాత్మ గురించి తెలుసుకొని భక్తి, కర్మ, ధ్యాన, జ్ఞాన మార్గాలలో భగవంతుని చేరవచ్చునని అన్నారు. హైందవ సంస్కృతిని కాపాడుకుంటూ విద్యార్థి దశ నుండే భగవంతుని పట్ల జ్ఞాన సంపన్నులు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు పోశెట్టి శ్రీనివాసులు, తండ అశోక్ పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవడం అభినందనీయం..

- తహసిల్దార్ కోడిచింతల రాజు..

తొలిఅక్షరం/నెల్లికుదురు, అక్టోబర్ 27: దాతలు సేవా సంస్థలు బాధితులను ఆదుకోవడంఅభినందనీయమని తహసీల్దార్ కోడి చింతల రాజు అన్నారు. శనివారం,జగతి ఫౌండేషన్,కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలోమండలంలోని రావిరాల గ్రామ వరద బాధితులకు నిత్యవసర వస్తువులు వంట సామాగ్రిని పంపించేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రాజు మాట్లాడుతూ ఆపత్కాల సమయంలో ప్రతి బాధితులను ఆదుకోవడం కోసం స్వచ్ఛంద సేవ సంస్థలు దాతలు ముందుకు రావాలని, వారు అందజేసే ప్రతి వస్తువు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. దాతలను వారు ఎల్లవేళలా గుర్తుంచుకోవడం జరుగుతుందన్నారు. సుమారు 350 మంది వరద బాధితుల కు నిత్యావసర వస్తువులు పంపిణీచేయగా,ఈ కార్యక్రమం లో జగతి ఫౌండేషన్ అధ్యక్షులు కళ్యాణి, ఫౌండేషన్ సిబ్బంది, కేర్ హాస్పిటల్ భాద్యులు మహేష్, (హైదరాబాద్) గ్రామ పంచాయతీ కార్యదర్శి,అరుణ పోలీస్ సిబ్బంది, రెవిన్యూ ఇన్స్పెక్టర్,పాషా నాయకులు రాస వెంకట్ రెడ్డి, జిలకర యాదాద్రి . కత్తుల రాములు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం.....

- పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి.....

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)అక్టోబర్ 26: నేడు తొర్రూరు మండలంలోని హరిపిరాల గ్రామంలోని పెద్దచెరువులో, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మత్స్యశాఖ అధికారులతో కలిసి ఒక లక్ష ఇరవై ఇది వేల చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు,నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు,ఈ కార్యక్రమంలో వారి వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు సంచు సంతోష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, రామసహాయం కిషోర్ రెడ్డి, వెంకట్ నారాయణ, నరేంద్ర రెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, గ్రామపార్టీ అధ్యక్షులు అశోక్ , మాజీ మండల అధ్యక్షులు సాధకర్, కిషన్ రెడ్డి, కిషన్ సెల్ కందాడి అశోక్ రెడ్డి, ధారావత్ సోమన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మత్స్యశాఖ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు

కష్టపడిన కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా..!!

- 96 మంది లబ్ధిదారులకు 96లక్షల 11వేలు..
- కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ..
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్..

తొలిఅక్షరం/నెల్లికుదురు, అక్టోబర్ 27: కష్టపడిన కార్యకర్తను, నాయకుని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు.శని వారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నెల్లికుదురు మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నెల్లికుదురు మండలానికి సంబందించిన (96) మంది లబ్ధిదారులకు రూ 96,11,136.00/- విలువగల చెక్కులనుస్థానిక తహసీల్దార్ కొడిచింతలరాజు ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టిఆర్ఎస్ పాలనలో కార్యకర్తనుగాని పట్టించుకున్న పాపాన పోలేదని, గత ప్రభుత్వం పది సంవత్సరాలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 18 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత మనదేనని ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించటానికి కృషి చేస్తున్నామన్నారు. మా ప్రభుత్వంలో హయంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు లబ్ధి పొందే విధంగా నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఫ్యామిలీ కార్డులు మంజూరు చేస్తాం, నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త నాయకులు ఇందిరమ్మ కమిటీలో పేరు లేదని పేరు పెట్టలేదని ఎవరు గాని ఎలాంటి అపోహలకు పోవద్దని కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను నాయకుల్ని గుండెల్లో పెట్టి చూసుకుంటానని వారికి రాబోయే రోజుల్లో కచ్చితంగా సముచితమైన స్థానాన్ని కల్పిస్తానని వారిని ఉన్నతమైన పదవుల్లో కూర్చోబెట్టి బాధ్యత నాది అని అన్నారు. అందరు కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేసి రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా ఏంటో చూపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గత ప్రభుత్వాల నాయకులు రాజకీయ కక్ష సాధింపుతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అడ్డుకున్నారని అన్నారు, రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల కండ్లల్లో ఆనందం చూడడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు, గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు.మహిళల సంక్షేమం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు 500 కే సిలిండర్ పంపిణీ 200 ఉచిత యూనిట్ల విద్యుత్ సరఫరా పథకాలను దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.ప్రజలు ఎప్పుడైనా సమస్యలను వివరించేందుకు తమ కార్యాలయం వేదికగా ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని, మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, మండల మాజీ వైస్ ఎంపీపీ జె ల్లా వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్,నాయకులు వెంకటరెడ్డి,జిలకర యాలాద్రి, కత్తుల రాములు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, వార్డ్ నెంబర్లు, యూత్ నాయకులు,,కార్యకర్తలు, లబ్ధిదారులు,అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు, పాల్గొన్నగా, లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు.

నేడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గౌరీ శంకర వైభవ ప్రాంతీయ సదస్సు...

- ముఖ్యఅతిథిగా ఇరుకుల్ల రామకృష్ణ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్.....
- విశిష్ట అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి...

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)అక్టోబర్ 26: తొర్రూర్ డివిజన్ శివారు వెళికట్టే గ్రామంలోని రామ ఉపేందర్ ఫంక్షన్ హాల్ లో వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ పొద్దుటూరు గౌరీ శంకర వైభవం పేరుతో పొద్దుటూరు సేవా పురస్కారాలు కార్యక్రమం జరపబడుచున్నది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇరుకుల రామకృష్ణ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు పాల్గొనుచున్నారు. విశిష్ట అతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హాజరవుతున్నారు. కార్యక్రమంలో పొద్దుటూరి గౌరీ శంకర్ ద్వారా జరిగిన కార్యక్రమాలు గురించి తెలుపుతూ విశిష్ట అతిరథ మహారథులు కార్యక్రమానికి వాసవి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయగలరు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల అనిల్ కుమార్ మచ్చ సురేష్ దారం గాయత్రి దాస సాయితేజ మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా డాక్టర్ పల్లాల పృథ్వీరాజ్ రివార్డ్ కమిటీ కన్వీనర్ గా వజినేపల్లి అనిల్ కుమార్ అందరూ జయప్రదం చేయగలరు.

బీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమస్యలను సంఘటితంగా పోరాడి సాధించుకుందాం

- జీ.పీ. ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్య
- గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ తొర్రూరు మండల నూతన కమిటీ ఎన్నిక

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)అక్టోబర్ 26: గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమస్యలను సంఘటితంగా ఉండి సాధించుకుందామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిఐటియు అనుబంధం) జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులందరూ సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. అనంతరం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని.. మండల అధ్యక్షులుగా నకరకంటి మధు, ఉపాధ్యక్షులుగా సంకినేని ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ యాకన్న, కోశాధికారిగా ధర్మారపు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలుగా దంతాలపల్లి నరసయ్య, మంద రమేష్, మహిళా కన్వీనర్ గా ధర్మారపు వెంకటమ్మ లను నియమించినట్లు ఎల్లయ్య తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు తొర్రూరు మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్మికులు జి వెంకన్న, డీ.మహేందర్ ఎం.బాలకృష్ణ, మంద యాకన్న, బండ యాకన్న, ధర్మారపు వెంకటమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు వివక్షత లేకుండా చూడాలి: శ్రీనివాస్

- బాల కార్మిక నిర్మూలల రహిత మండలంగా తీర్చిదిద్దాలి: ఎస్సై ప్రవీణ్
- బాల కార్మిక నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 26: పర్వతగిరి వ్యవసాయ కూలీలకు వివక్షత లేకుండా సమాన త్వంగా పనిచేయాలని అనుముల శ్రీనివాస్ అన్నారు శనివారం రోజున పర్వతగిరి క్షేత్ర కార్యాల యం లో పి.యు మేనేజర్ చింతం హిమవర్షిని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. H &M ప్రాజెక్టులో భాగంగా రైతుల ప్రాజెక్టు అమలు చేస్తున్నటువంటి బీసీఐ ,H& M రైతులతో కాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలైనటువంటి వ్యవసాయ కూలీలు పని ప్రదేశంలో మర్యాద గౌర పదమైనటువంటి విషయాలలో కలిగి ఉండాలని ఏలాంటి వివక్షత లేకుండా చూడాలని సమానమైన పనికి సమాన వేతనం అందించాలని ఉద్దేశంతో ప్రాజెక్ట్ కార్యక్రమాలలో భాగంగా అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాలను సజ్జువుగా సాగడం కొరకై వివిధ గ్రామాలలో జెండర్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగినది ఈ కమిటీ యొక్క ఉద్దేశం వ్యవసాయ కూలీలకు ఏమైనా అసంఘటిత జరిగితే కమిటీ పర్యవేక్షణలో సమస్యను పరిష్కరించుకునే విధంగా ఈ జెండర్ కమిటీలో గ్రామాలలో 3:4 ప్రకారం కమిటీని ఎంపిక చేయడం జరిగినది పి.యు స్థాయిలో నూతనంగా జెండర్ కమిటీని ఏర్పాటు చేసి జెండర్ కమిటీ అధ్యక్షులుగా బానమ్మ ఉపాధ్యక్షులుగా స్రవంతి కార్యదర్శులు శంకర్ ముఖ్య సలహాదారు లుగా హారతి డిప్యూటీ తాసిల్దార్ పర్వతగిరి ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగినది. ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను నిర్మూలించడం కొరకై ప్రతి ఒక్కరూ పాటుపడాలి. స్థానిక ఎస్సై ప్రవీణ్ మండలంలోని ప్రజ్వల్ ద్వారా అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగా గ్రామాలలో బాల కార్మికుల నిర్మూలించడం కోసం ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది అనునిత్యం పనిచేయడం జరుగుతున్నది. మరింత అవగాహన తీసుకువచ్చి బాల కార్మిక బాల కార్మిక రహిత మండలముగా తీర్చిదిద్దాలని ఎస్ఐ ప్రవీణ్ సూచనలు అందించడం జరిగినది. అనంతరం బాల కార్మిక నిర్మూలిద్దాం పోస్టర్ను ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రకాష్ రావు పాలకవర్గ సభ్యులు రాధిక ప్రాజెక్ట్ ఎం.ఐ.ఎస్ కో-ఆర్డినేటర్ అక్కల రమేష్ ప్రాజెక్ట్ సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి పాలకవర్గ సభ్యులు మరియు ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది స్కైలాబ్ సుజాత వెంకన్న వేణు భద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు

ఆర్ఎమ్‌పి వైద్యం వికటించి బాలిక మృతి

తొలి అక్షరం/తోరూర్ రూరల్, అక్టోబర్ 26: తొర్రూర్ మండలం హరిపిరాల గ్రామంలో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం ఏనకుంట తండా గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ ఐశ్వర్య తండ్రి రమేష్ 16 సంవత్సరాలు గల అమ్మాయికి గత పది రోజులు నుండి తీవ్రమైన జ్వరం రావడం తో మొదట వెలిశాల లో ఆర్ఏంపి వద్ద ట్రీట్మెంట్ చేయించుకున్నప్పటికి నయం కాకపోవడంతో శుక్రవారం రోజున హరిపరాల లోని చెన్న సారయ్య ఆర్ఏంపి వద్ద ట్రీట్మెంట్ చేయించుకోగ తక్కువ కాకపోవడంతో వారి తల్లి తండ్రులు మెరుగైన వైద్యం కోసం తొర్రూర్‌కీ తీసుకురాగా మార్గ మధ్యలో రాత్రి 8 గంటల సమయంలో చనిపోయినది అని మృతురాలి తండ్రి బానోత్ రమేష్ తొర్రూర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతురాలి మరణం పై తగు దర్యాప్తు చేయడం జరుగుతుంది అని తొర్రూర్ ఎస్ఐ ఉపేందర్ తెలిపినారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా రక్తదానం చేసిన ఆర్మీ రవి

- 54వ సారి రక్తదానం చేసినందుకు ఆర్మీ రవి
- అభినందించిన పోలీస్ ఉన్నతాధికారులు

తొలి అక్షరం/తిరుమలయపాలెం,అక్టోబర్ 26: పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి రక్తదానం చేశారు. ముందుగా తలాసేమియ బాధితులకు పరామర్శించిన ఆర్మీ రవి అనంతరం రక్తదానం చేశారు. ఇప్పటి వరకు 54 రక్తదానం చేసిన ఆర్మీ రవిని పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

గ్రామంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

- వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్వతమ్మ

తొలిఅక్షరం/చెన్నారావుపేట అక్టోబర్ 26: మండలంలోని ఉప్పరపల్లిలో శనివారం మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్వతమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్వతమ్మ మాట్లాడుతూ..మహిళా సాధన కోసం ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా 500 గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి మహిళలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించిందని, త్వరలో ప్రతి నెల మహిళకు 2500 రూపాయల ఆర్థిక చేయూతను అందించనుందని తెలిపారు.కాంగ్రెస్ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతు పోకల శంకర్

● ఇంత అశ్రద్ధ గల పంచాయతీ కార్యదర్శిని ఇప్పటివరకు చూడలేదు

తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 26: పర్వతగిరి మండల స్థానిక రైతు పోకల శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎంతోమంది పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహించారని, వచ్చిన వారు గ్రామంలో తిరిగి సమస్యలను గుర్తించి మరికొన్ని ప్రజల ద్వారా తెలుసుకొని వెంటనే పరిష్కారానికి కృషి చేసే వారిని తెలిపారు. కానీ నేటి పంచాయతీ కార్యదర్శి వచ్చిన నాటి నుండి కేవలము మండలానికి తిరుగడం, పై అధికారులతో మన్నలను పొందడం వరకే సరిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. పోలుకమ్మ చెరువు కట్టపై డంపింగ్ యార్డ్ పెట్టి చెరువును పూడ్చడానికే ప్రయత్నం చేస్తున్నారని, ఊరిలో ఎవరైనా చనిపోయినప్పుడు వారి దహన సంస్కారాలు అయిన తరువాత స్నానాలు చేయాలంటే కలుషితమైన నీటిలో స్నానాలు చేయడం ద్వారా దురద వస్తుందని, కొంతమంది భయానికి స్నానాలు చేయకుండానే వెళ్లిపోతున్నారని తెలిపాడు. అలాగే కట్టపై తడి పొడి చెత్త వేయడం ద్వారా వచ్చిపోయే వాహనదారులు రైతులు దుర్గంధ వాసనతో పాటుగా కుక్కలు, కోతులకు భయపడవలసి వస్తుందని ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి రఘు డంపింగ్ యార్డును తక్షణమే గతంలో పరిశీలించిన చోటికి మార్చాలని డిమాండ్ చేశాడు.

నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన విద్యార్థుల పరిచయ వేదిక

- మంచి భవిష్యత్తుకు మార్గం వేసుకోవాలి
- ఉద్యోగ ఉపాధి అవకాశాలకు వేదిక కానున్న నర్సంపేట
- దొంతి మాధవరెడ్డినర్సంపేట ఎమ్మెల్యే

తొలి అక్షరం/నర్సంపేట,అక్టోబర్ 26: నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో నూతన విద్యార్థుల పరిచయ వేదిక కార్యక్ర మానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమం పాల్గొని మాట్లాడుతూ..విద్యార్థులు అధ్యాపకుల కృషితో కళాశాల స్వయం ప్రాతిపత్తిని పొందిందని కళాశాల అభివృద్ధికి గతంలో కృషి చేశామని ప్రస్తుతం 20 లక్షల రూపాయలతో నూతన క్లాస్ రూం నిర్మాణం జరిగిందని స్కిల్, డెవలప్ మెంట్ ప్రోగ్రాం 20 నుండి 25 కంప్యూటర్ సిస్టమ్స్ ఏర్పాటు చేసి డిగ్రీ పూర్తయిన వెంటనే స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యం పట్ల చిత్తశుద్ధితో ఉందని గతంలో నర్సంపేట నియోజకవర్గంలో 5 కస్తూరిబా స్కూలు రెండు మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఈ కళాశాల అభివృద్ధికి మరిన్ని నిధులు తెచ్చి విద్యార్థులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని మహిళా విద్యార్థినీలు హాస్టల్ భవనం నిర్మించి వసతి కల్పిస్తామని అన్నారు.అనంతరం డిగ్రీ ద్వితీయ సంవత్సరంవిద్యార్థిని రచించినఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. దాంతోపాటు వరంగల్ లోని కిట్స్ కళాశాలలో మరియు ఆన్లైన్లో ఏర్పాటుచేసిన క్విజ్ లిటరేచర్ కాంపిటీషన్లో ఉన్నత ఫలితాలను సాధించిన విద్యార్థినులకు ప్రశంస పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థి నీ విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కోర్టు కాంప్లెక్స్,రికార్డ్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన హైకోర్టు న్యాయమూర్తి పి.శ్రీ సుధ

తొలి అక్షరం/ఖమ్మం(మధిర),అక్టోబర్26: మధిర లో రూ. 24 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 2 కోర్టు కాంప్లెక్స్ లు, రూ. 39 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రికార్డ్స్ భవన నిర్మాణ పనులకు శనివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి,ఖమ్మం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి పి. శ్రీ సుధ, హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, కాజా శరత్, ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ న్యాయమూర్తి జి.రాజగోపాల్ లతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా భవన ప్లాన్ ను న్యాయమూర్తులు పరిశీలించారు.పనులు ప్రారంభించి, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని న్యాయమూర్తులు అన్నారు.అనంతరం రిక్రియేషన్ క్లబ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సీనియర్ సివిల్ కోర్ట్ ను న్యాయమూర్తులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మధిర సీనియర్ సివిల్ న్యాయమూర్తి మీరా ఖాసీం సాహెబ్, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. పుల్లారావు, న్యాయమూర్తులు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ రాంబాబు,న్యాయవాదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కొర్పోల్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన స్వతంత్ర అభ్యర్థి సురేష్ యాదవ్

● పేద మధ్య తరగతి పిల్లల బడిలో కనీస సౌకర్యాలు లేవు ● ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం తప్పకుండా చేయాలి: సురేష్ యాదవ్ స్వతంత్ర అభ్యర్థి

తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 26: వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పెద్ద కొర్పోల్ గ్రామంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను నర్సంపేట నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి సురేష్ యాదవ్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకపోవడం చూసి గుండె దహించి వేసిందన్నారు ,ప్రదర్శన బోర్డులు ఏర్పాటు వంటివి పరిస్థితి కూడా లేకపోవడం చాలా విచారించదగ్గవిషయమని తెలియజేశారు.అదేవిధంగా వర్షం పడితే పాఠశాల అంతా ఒక చెరువు లాగా మారిపోతుంది అని హైస్కూల్ ప్రహరీ గోడ కూడా సరిగా లేనందున కోతులు మరియు పశువులు, పాఠశాల ఆవరణంలోకి రావడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఉన్నారని,ఆ కారణం చేత స్థానిక పాఠశాలలో కి పంపించడానికి స్థానిక తల్లిదండ్రులు ఇష్టపడడంలేక పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో అధికంగా ఉంటారని పలుమార్లు గుర్తు చేసినప్పటికీ ప్రభుత్వ అధికారులు రాజకీయనాయకులు దృష్టిని సారించకపోవడంచాలాదురదృష్టకరమును తెలియజేశారు కాబట్టి ఇప్పటికైనా స్థానికంగా ఉన్న ప్రభుత్వ అధికారులు మరియు వివిధ పార్టీల నాయకులు పాఠశాల ఉన్నతికి తోడ్పాటున అందించి పేద మధ్యతరగతి కుటుంబాల చదువుకై ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సురేష్ యాదవ్ ఈ సందర్భంగా కోరారు.

పచ్చదనం పరిశుభ్రత కోసం ఎన్ఎస్ఎస్ సేవలు ప్రశంసం

● కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు

తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 26: పచ్చదనం పరిశుభ్రత కోసం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయమని పిండిపూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు ప్రాంగణాన్ని పిండిప్రోలు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శుభ్రపరిచారు. కళాశాల ప్రాంగణంలో గల వయ్యారిభామ మొక్కలు, పిచ్చి మొక్కల తొలగింపు,అంతర్ రహదారికి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటివి నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, ఎన్ఎస్ఎస్ పి ఓ నారాయణరావు, నరసింహ రావు పరశురాం తదితర అధ్యాపకులు, ఉపేందర్, చిలకమ్మ తదితర అధ్యాపకేతర సిబ్బంది, సుమారు 70 మంది ఎన్ఎస్-ఎస్ వాలంటీర్ల తో బాటుగా మహిళా సిబ్బంది కూడా పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్ తరఫున అల్పాహారం అందించబడినది. గ్రామపంచాయతీ కార్యదర్శి రాము ఆధ్వర్యంలో ట్రాక్టర్ సహాయంతో మొక్కల కొమ్మల తరలింపు నిర్వహించబడినది.

సీయోల్ టూ మూసి నదికి చేరుకున్న ఎంపీ చామల

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా, అక్టోబర్ 26 : దక్షిణ కోరియా రాజధాని సీయోల్ నగరంలో ఉన్న కొన్ని నదులను పునరుజీవం చేసిన విధానాన్ని రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు అధికా రులతో పాటు అయిదు రోజుల పర్యటన ముగించుకొని పిల్లాయిపల్లి మూసి రైతుల అవగాహన యాత్ర కార్యక్రమానికి హాజరైన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి (మ) పిల్లయిపల్లి నుంచి మక్తా అనంతరం వరకు మూసి ప్రక్షాళన చేయాలని రైతులు, కులవృత్తి దారులు మహిళలు, పార్టీలకు అతీతంగా కార్యకర్తలు నాయకుల తో కలిసి మూసి బ్రిడ్జి మీద అవగాహన యాత్రలో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కు డీపీర్ లు లేకుండా కట్టి ఆగం చేశారు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. అని అన్నారుమూసి నదిని పీపీపీ ప్రైవేట్ పబ్లిక్ ప్రాపర్టీ ద్వారా ప్రక్షాళన చేసి నదికి ఇరువైపులా శాపింగ్ మాల్స్ కట్టాలి అనే ఉదేశ్యం లో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు.ప్రతిపక్షాలు మాత్రం ప్రజల కడుపు గొట్టే విదంగా కార్య క్రమం చేస్తూ సోషల్ మీడియాలో ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తున్నాయి అన్నారు. హైదరాబాద్,రంగారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాల ప్రజల యొక్క మురికి నీళ్ల కష్టాల్ని తీర్చాలని మూసి నది మీద ఉన్న ప్రజలు, చేతి వృత్తుల వారు తదితరులు మురికి కూపం లో ఉంటున్నారు.వారికి డబుల్ బెడ్ రూమ్లు ఇచ్చి, వారిని మురికి కూపం నుంచి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం చేస్తుంటే, ప్రతిపక్షాలు మురికి ప్రచారం చేస్తున్నాయి ప్రజలు వారి విష ప్రచారం తిప్పి కొట్టాలి అన్నారు.ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు అందెం సంజీవ రెడ్డి,భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా లోని ముఖ్య నాయకులు,భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,మాజీ ప్రజా ప్రతినిధులు,రైతులు, మహిళ రైతులు, మూసీ నదిపై ఆధారపడి జీవనం సాగించే చేతువృత్తుల వారు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా మాంట్ ఫోర్ట్ స్కూల్ విద్యార్థినికి నాట్యబాల అవార్డు ప్రదానం

తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో,అక్టోబర్26:స్థానిక గుట్టల బజారు లోని మాంట్ ఫోర్ట్ హైస్కూల్ విద్యార్థిని ఎమ్.హర్షిత కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ చేతుల మీదుగా నాట్యబాల అవార్డు ప్రదానం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,జిల్లా ఎస్పి సునీల్ దత్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా మాంట్ ఫోర్ట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్, బ్రదర్ జోస్,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ఎమ్.హర్షిత ను అభినందించారు.

ఎమ్మెల్యే మాధవరం వాఖ్యలను ఖండించిన బండి రమేష్

తొలి అక్షరం/కూకట్పల్లి, అక్టోబర్ 26: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలి కొదిలేసింది అన్న ఎమ్మెల్యే కృష్ణారావు వ్యాఖ్యలను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, శనివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గతంలో 10 సంవత్సరాలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో 95 శాతం పనులు పూర్తి చేశామని ఎన్నికల సందర్భంగా పేర్కొన్న కృష్ణారావు, మళ్లీ నేడు పెండింగ్ పనులు పూర్తికి కృషి చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల ముందు చెప్పినట్టు 95 శాతం పనులు పూర్తి చేస్తే ఇంకా చేయటానికి ఏమీ మిగిలి ఉండవని అయినా పదేపదే కృష్ణారావు నేను అభివృద్ధి చేస్తున్నాను, నేను అభివృద్ధి చేస్తున్నాను అంటూ గొప్పలు చెప్పుకోవడాన్ని బండి రమేష్ గారిని ఎద్దేవా చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి 10 ఏళ్లలో చేయని పనులను, సగం చేసి వదిలేసిన పనులను రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని బండి రమేష్ పేర్కొన్నారు. తన అసమర్థ నిర్వాకాన్ని ఎమ్మెల్యే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పై వేయాలని చూస్తున్నట్లు ఉందన్నారు. నియోజకవర్గంలో చేయాల్సిన పనులన్నీ పూర్తయ్యాయి అని చెప్పే ఎమ్మెల్యే ఇంకా చేయాల్సినవి ఏమున్నాయో ప్రజలకు తెలియచెప్పాలన్నారు. గత రెండుసార్లుగా చేయని అభివృద్ధి ఈ తొమ్మిది నెలల్లో ఎమ్మెల్యేగా ఏం చేశారో చెప్పాలని బండి రమేష్ ప్రశ్నించారు.

పిండిప్రోలు ఎస్సీ కాలనీలో వాటర్ ప్లాంట్ నెలకొల్పి తనౌధర్యాన్ని చాటుకున్న గౌతమి విద్యాసంస్థల అధినేత

- నేడు ప్రారంభోత్సవం చేయనున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- మానవసేవయే మాధవ సేవ తన లక్ష్యం
- పేదవాడికి ఏ ఆ పది వచ్చినా నేను తోడుగా ఉంటున్నానన్నా
- గౌతమి విద్యాసంస్థల అభినేత కాంపాటి బాబురావు...ప్రమీల దంపతులు

తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 26: గౌతమి విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు రాజకీయ ప్రస్తావనం 1994 సంవత్సరం నుండి మొదలు కాగా ఆనాటి నుండి నేటి వరకు గ్రామములో పేదలకు అందరికీ తన వంతు కర్తవ్యం గా సేవా గుణాత్మక కలిగి పేదలకు పుణ్య దానాలు చేస్తున్నాడు పిండిప్రోలు గ్రామంలో 1994 సంవత్సరంలో సంవత్సరంలో పిండిప్రోలు బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి అ ప్పటి పాలేరు ఎమ్మెల్యే సండ్ర వ్యక్తి వీరయ్య వారి చేత విగ్రహావిష్కరణ కావించారు వెదుళ్ల చెరువు గ్రామంలో స్వతంత్ర సమరయోధులు తన తండ్రి అయిన స్వాతంత్ర సమరయోధులు కాంపాటి వీరస్వామి తన తండ్రి జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో వీరస్వామి జ్ఞాపకార్థం ఆ గ్రామంలో సిపిఎం కార్యాలయం సొంత ఖర్చులతో నిర్మించాడు ఎస్సీ కాలనీలో అంబేద్కర్ ఆర్చి కి రెండు లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించారు వేదుళ్ళచెరువు స్టేజి దగ్గర యోగాసనం వెళ్లే ఎదురుగా రెండు లక్షల రూపాయలతో ఆర్చి నిర్మాణం నిర్మించారు 2020...2021 కరోనా సమయములో వచ్చిన సందర్భంగ పిండిప్రోలు గ్రామంలో పేదలకు నిరుపేదలకు 500 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు పిండిప్రోలు గ్రామంలో చామకూరి చంద్రయ్య సెంటర్ దగ్గర లో సుమారు రెండు లక్షల రూపాయలతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసినారు పిండిప్రోలు ప్రభుత్వ పాఠశాలలో 1,50,000 రూపాయలతో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు తరువాత చాకలి ఐలమ్మ భవనానికి లక్ష రూపాయలు విరాళం యాదవుల మల్లన్న గుడికి 65 వేల రూపాయలు పద్మశాలివారికి వెంకటేశ్వర స్వామి గుడికి మెటీరియల్ అందజేశారు వేదుళ్ళచెరువు రాములవారి గుడికి 3 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు విరాళంగా అందజేశారు 2004 సంవత్సరం నుండి నేటి వరకు ఎస్సీ కాలనీలో ప్రతి సంవత్సరం వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాలు తన సొంత ఖర్చులతో చేసేవాడు కనకదుర్గ విగ్రహాలు కాలనీలో ప్రతి సంవత్సరం అందజేసి అన్నదానాలు ఏర్పాటు చేస్తున్నారు గ్రామంలో అతి పెద్ద పేద కుటుంబంలో చనిపోయిన వారికి బియ్యం వితరణ అందజేస్తున్నాడు గత 12 సంవత్సరాల నుండి గౌతమి విద్య సంస్థలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి పేద విద్యార్థులకు అది తక్కువ ఫీజుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందజేస్తున్నారు శివాలయం గుడి నిర్మాణానికి 1,50,000 అందజేశారు గ్రామంలో ఉన్న ప్రతి చర్చికి సాయ సహకారాలు అందజేస్తున్నాడు

సిపిఎం మండల మహాసభకు ముస్తాబైన పిండిప్రోలు

- మహాసభకు 500 మంది ప్రతినిధుల ఎంపిక
- భారీ ప్రదర్శన బహిరంగ సభ
- నేడు హాజరుకానున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 26: తిరుమలాయపాలెం సిపిఐ(ఎం) మండల 9వ మహాసభకు మండలంలోని పిండిప్రోలు గ్రామంలో నేడు జరగనున్న (సిపిఐఎం) మండల మహాసభకు గ్రామం ముస్తాబయింది. పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని రహదారుల ఇరువైపులా ఎర్రటి తోరణాలు, స్వాగత బ్యానర్లు, పార్టీ జెండాలతో అలంకరించారు. మండల వ్యాప్తంగా 500 మంది పార్టీ ప్రతినిధులతో జరగనున్న మహాసభ ప్రాంగణానికి స్వాతంత్ర సమరయోధులు కీర్తిశేషులు కామ్రేడ్ పప్పల భద్రయ్య ప్రాంగణంలో మా సభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు ఈ సందర్భంగా శనివారం మహాసభల ప్రాంగణాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ సిపిఎం రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ షేక్ బషీరుద్దీన్ కొమ్ము శ్రీను మహాసభలు నిర్వహించే ప్రాంగణాన్ని పరివేక్షించారు మాట్లాడారు. మహాసభను పురస్కరించుకొని 1500 మంది పార్టీ కార్యకర్తలు, నాయకులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మహాసభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో అంతర్జాతీయంగా వస్తున్న రాజకీయ పరిణామాలు, సమీకరణలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తమ్మినేని ప్రసంగిస్తారన్నారు. ఈ మహాసభలో గత మూడు ఏళ్లుగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమాలు ఫలితాలపై మం డల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన ముసాయిదాను విడుదల చేస్తారన్నారు. రాబోయే మూడేళ్ల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. మహాసభ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభలో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్ పద్మనాబులు సుధాకర్ మండల సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు కాంపాటి బాబురావు సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు దొడ్డ లింగస్వామి పప్పులు ఉపేందర్ రామన రవి నాగటి సురేష్ పప్పుల చిన్న ఉపేందర్ పిట్టల పాపారావు మల్లెబోయిన టీవీ యాదగిరి దొండేటి నిర్మల్ రావు రేపాకల వెంకన్న యర సంగి జితేందర్ పప్పుల అశోక్ పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

- హనుమకొండ జిల్లా డిఆర్వో వై.వి.గణేష్

తొలి అక్షరం/హనుమకొండ, అక్టోబర్ 26 : ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలు లో యువత మత్తు పదార్థాల నియంత్రణపై హనుమకొండ జిల్లా డి.ఆర్.ఓ వై.వీ గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీలకం అని అన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. చదువు చెప్పే టీచర్ తమ విద్యార్థి యొక్క ఆలోచన విధానాలు , వారి వ్యవహార శైలి , అలవాట్ల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్ళి వారిని రి-హాబిలిటేషన్ సెంటర్లకు తీసుకెళ్ళి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్ షాప్లు , చిన్న చిన్న సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల నిరంతర నిఘా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల అరికట్టడం లో పోలీసులదే ముఖ్య పాత్ర అన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కమర్షియల్, అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేయాలన్నారు. పోలీసులు ముఖ్యంగా పాఠశాల , జూనియర్ కళాశాల ఆవరణ లో ఉన్న అన్ని దుకాణాల పట్ల నిరంతర నిఘా, ఎప్పటికప్పుడు ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల , జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి అవగాహన సదస్సు కల్పించాలని కోరారు. మత్తు రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి పాఠశాల కళాశాలలో ప్రహరీ క్లబ్ ల నిర్మాణం జరగాలని అని, వాటి ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ అదనపు డి.సి. పి సలీమా మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం ముమ్మరం చేసి , ప్రభుత్వ , ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలు , జూనియర్ కళాశాలల చుట్టు పక్కల అవరణాలల్లో ఉన్న ఏ ఒక్క పాన్ షాపు , సిగరెట్ విక్రయ దుకాణాల ఉండకుండా చూడాలని పోలీసు అధికారులు ఆదేశించారు. రద్దీగా , కూడలిలో ఉన్న ప్రతి ఒక్క పాన్ షాపు, సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల ప్రత్యేక నిఘా అవసరం అని అన్నారు. అనుమానాస్పదంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100 , టోల్ ఫ్రీ 1908 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఏ.సి.పిలు, నార్కోటిక్స్ , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ్ మెడికల్స్, క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, అక్టోబర్ 26: ప్రేమ్ మెడికల్స్, క్లినిక్ వారి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం 27వ అక్టోబర్ (ఆదివారం) రోజున నిర్వహించడం జరుగుతుందనీ, జాతీయ మానవ హక్కుల కమిటీ కరీంనగర్ టౌన్ చైర్మన్ (NHRC) ప్రేమ్ అన్నారు, కావునా ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోగలరని చెప్పారు, ఈ వైద్యశిబిరం లో ముగ్గురు వైద్యులు అందుబాటులో ఉంటారు, ఈ.సి.జి, 2డిఎచో, బిపి, షుగర్ పరీక్షలు చేయబడుతుందని, ఉదయం 9 నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు, యస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ హిందూపూరి కాలనీ దుర్గ మాత మండపం వద్ద ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందన్నారు.

ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు పరామర్శించిన మేనేని రోహిత్ రావు...

తొలి అక్షరం/కరీంనగర్, అక్టోబర్ 26: కరీంనగర్ స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి ఇటీవల మరణించగా నేడు కరీంనగర్‌లోని అయన నివాసంలో వారి తల్లి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి గంగుల కమలాకర్‌నీ పరామర్శించిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు వారి కార్యకర్తలు.

కార్పొరేటర్‌కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శ

తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, అక్టోబర్ 26: కరీంనగర్ లోని 45వ డివిజన్ కార్పొరేటర్ పిట్టల శ్రీనివాస్ ను సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శనివారం పరామర్శించారు. పిట్టల శ్రీనివాస్ మాతృమూర్తి పిట్టల రాజవ్వ మృతి చెందిన నేపథ్యంలో వారి నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి ఆశ్రఫ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజకుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తాం...

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...

తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 26 : కరీంనగర్ జిల్లా మొత్తాన్ని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథార్టీ పరిధి లోకి తీసుకురావడంతో వేగంగా, ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చెందుతుంది.ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు.. అందరి సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తాం.

కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐగా పని చేసిన సోనియా సస్పెన్షన్

తొలి అక్షరం/కాగజ్ నగర్,అక్టోబర్ 26: కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో గతంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ సోనియా, ఏఎస్ఐ మను ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ ఉమేశ్, రమేశ్ సస్పెండ్ అయ్యారు. సోనియా ఒక కేసు విషయంలో అవినీతికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు విచారణ జరిపి ఇచ్చిన రిపోర్టు ఆధా రంగా మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.